# చదువుకోండి


| | |
|---|---|
| యోగి - ఉంగ్రాళ్ళకత్తె .... 6 | వరక్కాదావ .... 33 |
| చందమామ ఆత్మకథ .... 7 | తెనాలి రామలింగం .... 38 |
| జయాభిభైరవ-దిగ్విజయయాత్ర .... 10 | తోకపిట్టగారు .... 42 |
| బంతరాముడు .... 13 | రామచిలుక .... 46 |
| పెయ్యం ఆరున్న .... 17 | కుందేలుయుక్తి .... 48 |
| కాకమ్మక్క కథ .... 21 | తోంపాటలు .... 52 |
| గుగ్గిళ్ళ పాటలు .... 24 | ఆ రాత్రి (పోటీవ్యాసం) 54 |
| తంత్రి కొడుకులు .... 29 | చందమామ పజిల్ .... 60 |


ఇంకా, ఇంకా, ఎన్నో!

---


సాలు చందా **5-0-0**

# చందమామ

విడిప్రతి **0-6-0**

పిల్లల మాసపత్రిక


చందమామలో పిల్లల రచనలూ, పిల్లల ఫొటోలూ ప్రకటిస్తాము. చక్కని ఫొటోలు కార్డు సైజులో తీయించి 0-0-8 బిళ్ళతో పంపాలి. ఫొటో ప్రకటిస్తే ఉంచుకుంటాము. లేకపోతే తిప్పిపంపుతాము. అచ్చు పడని రచనలు తిరిగి కావాలంటే కవరుమీద తమ అడ్రెసు రాసుకుని బిళ్ళ అంటించి, వ్యాసంతోపాటే మాకు పంపాలి. లేకపోతే మేము తిప్పి పంపలేము. ఉత్తర ప్రత్యుత్తరాలు పెంచి లాభముండదు. ఈ విషయాలు ముఖ్యంగా గమనించి మాకు సహాయపడమని మా ప్రార్థన.


ఆఫీసు :

87, ఆచారప్పన్ వీధి : మద్రాసు 1

# నా ఆత్మ కథ

చందమామ

"జయోస్తు జయీభవ! దిగ్విజయీ భవ!" అంటూ మీరంతా రంగురంగుల విల్లంబులు పట్టుకొని దసరా పండుగకు బయలుదేరుతారు. మీలో ప్రతివారు క్రొత్తబట్టలు తొడుక్కుంటారు. ఎన్నడూ బడికి వెళ్లనివాళ్లకూడా ఆ పండుగకైనా తప్పకుండా బడికి వెళ్తారు. ఎంత మొద్దబ్బాయికైనా "ఘన సింహాసనమై" అన్న పద్యం వస్తుంది. లేదా, "అయ్యవారికిచాలు అయిదు వరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పుబెల్లాలు," అన్న రెండు చరణాలైనా పట్టుబడుతాయి.

దసరా పండుగ వస్తున్నది అనగానే మీలో చాలమంది కోలాటపు కర్రలు, విల్లంబులు, కోతులు సంపాదించటానికి ఇంట్లో ఎంతైనా గోలం చేస్తారు. గులాములోవేసే తుంగగడ్డం పొడికోసం మీరు ఎన్ని తంటాలైనా పడితుంటారు.

"మామయ్యా, యివి ఎప్పటి సంగతులు?" అని బస్తీ కుర్రవాళ్లు నన్ను వెక్కిరించవచ్చును. వాళ్ళకు నేను చెప్పగలిగింది ఒక్కటే. పల్లెటూళ్ళల్లోని వీధిబళ్లకు ఒకసారివెళ్ళి చూచిరమ్మంటాను. ఈ రోజులకుకూడా కోలాటాలు కనిపిస్తాయి. పిల్లల దిగ్విజయ నాదాలతో వీధులు దద్దరిల్లుతుంటాయి. ఇంత కోలాహలం ఎందుకు జరుగుతున్నదో, మనవాళ్ళు దసరా పండగ ఎందుకు చేస్తున్నారో మీకుతెలుసునా?

మహర్నవమినాటికి వానలు వెనుక

# జయీభవ విజయీభవ - దిగ్విజయీభవ

ఓంకారశీర్షుఁడా ఓయాంధ్రవీర !
మనజాతి యుగచాళ్లు మరువబోకోయి
మనవారి శౌర్యమ్ము మరచిపోకోయి!
వర్తకమ్మునకని పాశ్చాత్యులిటకు
విచ్చేసి కోటలు పెట్టించినారు
అదినాటి మనవార లతలించియుండగ
ఆశ్చర్యకరకంచు అచ్చివాలాడి
నమ్మించి వంచించి నారయా దొరలు
సేనల విరివిగా చేరంగదీసి
క్రమముగా దేశమ్ము కాజేసినారు.
అధికార మారీతి అబ్బినయంత
జాతీయవృత్తుల నడుముంచినారు
రాణివాసములోని రత్నాలుమణులు
బండారములలోని పైడినాణెములు
సీమకుబంపిరీ స్టీమర్లలోన
మరమాలు బట్టలు మనదేశమందు
గుమ్మించినారయా కోకొల్లలుగను
మనవారి సరకులు మనదేశమందె
అమ్ముడుపోకుండ ఆకట్టినారు
సన్నవల్వలు నేయు సాలీలవిరిచి
చేతివ్రేళ్లనువారు ఛేదించినారు
జాతిచదువులు చెప్పు సంస్థలన్నిటిని
మూసివేయించిరీ మోమాటలేక
ఆసంస్థలధనమ్ము లపహరించిరిగ
సేద్యంపువ్యాపకలు చెడిపోయి రైతు

మొరపెట్టుకొన్నను ముసిముట్టరైరి
పండిన పంటైన ప్రభుకంటకుండ
చేర్పించినారయా సీమకు దొరలు
ఇట్టి తంత్రాలతో ఈదేశమెల్ల
అల్లకల్లోలమై ఆగమైపోను
మాదుదేవతయంత గొల్లుకొట్టె
ఆమూలనుండియు ఈమూలదాక
వైరకర్ర లాడుచు వారపిల్లినది
అజ్ఞాన రాక్షసి ఆవహించినది
ఏమూలజూచినా నిర్భాగ్యులుర
అదిమొదలు మనవార లల్లాడినారె
మనములోపల నెంతో క్రుంగిపోయారు
ఎటువంటిదేశాని కెటువంటిదశలు !
ఎటువంటి జాతికి ఎట్టియిక్కట్లు !
ఎటువంటి సంస్కృతి కెట్టిదుస్థితిర ?
అనుచు లోలోపలే అలమటిల్లారు
పారతంత్ర్యమువల్ల ప్రభవించెనిద్ది
దొరలనందర పారద్రోలకున్న
ఈగతిపోదమ్మ ఈగడలేదు
మనజాతి కింకను మర్యాదలేదు
ఒడలిలోపల నెత్తురుండునందాక
ముక్కున నూర్పులు పోవునందాక
ఉపట్టిన కృపాణమిక దింపబోము
భారతమాత నీ పాదమ్ములాన
అని ప్రతిజ్ఞలు చేసి యా స్వాన్నిలక్ష్మి

మేటైన యోధులు కదలి ఆంగ్లేయు
సేనల నెదిరించి చెండాడినారు
పోరాట మీరీతి ఘోరమ్ముగాను
సాగించుచున్నంత శౌర్యమ్ము త్రుళ్ళ
తెలివేదిమసగించు తెల్లదొరలుండ
స్వార్థంబుగోరిన సంస్థానపతులు
దేశగౌరవమైన విలువెంచకుండ
స్వాతంత్ర్య భాగ్యమ్ము సమయునంచనక
యుద్ధమ్ము చేసిరి పరులతో కలిసి
దానితో మనవారి తంత్రంబు చెడెను
జాతీయ యోధుల సన్నాహమణగ
పరులకు దేశమ్ము స్వాధీనమయ్యె
నాటి స్వాతంత్ర్య రణమ్ములోపలను
ఎందరమున్నలు ఇలకొరిగినారో
చెప్పలేక చరిత్ర చిన్నబోయినది.
ఆపైని మొనగాళ్ళు అన్నిన్ని కావు
దారిద్ర్య దేవత తాండవాలాడె
పీయుపిడిల్పిగా కోయునిపట్టి
ఇదినాడు మనవార లికనైన లేచి
కాంగ్రెస్సు పేరుతో ఘనమైన సంస్థ
స్థాపించినారయా జాగృతి తెచ్చి
స్వాతంత్ర్యమని ప్రజ పరవళ్ళు త్రొక్క
ఈ దేశమంతాను మాదనున్నారు
మాయింటి పెత్తనము మాకె వలెనన్నారు
తప్పులై పన్నింగ ఓర్వమన్నారు
కాంగ్రెస్సు పగ్గాలు గాంధికే పట్టి
విజయుని పోల్కిగా వీరవ్యూహము
పూరించె శంఖమ్ము భోమ్ము భోమ్మనుచు

దానితో ఉప్పొంగి దర్పమ్ము పెరిగి
తండోపతండాలు తరలిరి జనులు
సింహగర్జనలంత చెలరేగిపోయె
స్వాతంత్ర్య కాంక్షతో రక్తించె దిశలు
జాతీయులతోడ జైళ్ళన్ని నిండె
దేశాభిమానముల్ తెప్పలై తేల
అవిచ్ఛిన్నగానాది ఆయుధమ్ము క్రుంగి
ఆంగ్లేయపాలకు లక్ష్యంబుగాను
అగ్ని నెమ్మల కత్తులాడించినారు
ఊరకే కొందర నురితీసినారు
బహువుగా శిక్షలు వడ్డించినారు
కలవారి యాస్తులు కలుపుకొన్నారు
అన్ని చేసినగాని అణుమాత్రమైన
జాతీయభావమ్ము సమసిపోదయ్యె.
అసహాయ శూరుండు నద్వితీయుండు
గాంధీమహాత్ముండు కరవాలంపడక
జాతీయవాదుల సమకూర్చియొకట
నాయకత్వముపూని నడిపించినారు
శాంతమ్ముగా పోరు సాగించినారు
ఆ అహింసావిధి కన్నదేశములు
పులకించి చూచెరా తలయూచి మెచ్చె
జాతీయ యోధుల శౌర్యంబుకోడి
కంధియున్నారు విజాతీయప్రభులు
సాగెరా యంతట స్వాతంత్ర్యరథము
ఎగిరెరా మనజెండ ఎఱ్ఱనికోట
కనులార నొకసారి కనుగొమ్ము నీవు
కేకలు కొట్టరా చేతులెత్తి నీవు
ఎలుగెత్తి పాడరా యాజాతిగీతి



# తెనాలి రామలింగం

తిరిగేకాలా. కృష్ణసోదరా పూరు కుండపవి మీకూ తెలిసేవుంటుంది. మన రామలింగంచేసే మంచగాలు రోజురోజుకూ మితిమీరి పోసాగినై. చిక్కిన వారినల్లా వదలించకుండా వదిలే వాడుకాదు. అందుకు రాయలవారిని కూడా పరాభవం చెయ్యటానికి పూనుకున్నాడు. రాయలవారు ఆగ్రహించి రామలింగాన్ని అడివికి తీసికెళ్లి చంపమని యిద్దరు సేవకులకు ఆజ్ఞాపించారు.

సేవకులను ఎలాగో కల్లబొల్లి కబుర్లతో మోసంచేసి, వాళ్లకు చెరో పదివరహాలు లంచంయిచ్చి రామలింగం ఆ గండం తప్పుకున్నాడు. సేవకులు వాక మేకనుచరికి, రక్తంతోవున్న ఆ కత్తిని రాయలవారికి చూపారు. పాపం, రాయలవారు రామలింగం చనిపోయాడని నమ్మారు.

ఈ వార్త వూళ్లో అంతటా పాక్కిపోయింది. విన్నవాళ్లందరూ "రామలింగం చచ్చాడన్న మాటేగాని. వాడు బ్రహ్మరాక్షసిగా అయినా మనల్ని పీక్కు తింటాడు. బ్రహ్మహత్య మహాపాపం అంటారు. ఈ పాపం మనల్ని వూరికే వదలదు. దేశానికి వల్లమాలిన అరిష్టాలు చుట్టుకుంటై." అని గుసగుసలు మొదలు పెట్టారు.

ఈ గుసగుసలు చివరికి రాయలవారి చెవులకూడా పడినై. రాయలవారు పండితుల్ని పిలిపించారు. పాప పరిహారంగా "శాంతి క్రియలు జరపవచ్చు"ని సలహా యిచ్చారు పండితులు. సరేనని, రాయలవారు, శాంతి క్రియలు జరిపించమని తాతాచార్యులవారిని పురమాయించారు.

తాతాచార్యులవారు, నూటఏనమంది గురు బ్రాహ్మణులతో ఓ అమావాస్య అర్ధరాత్రి వేళకు వూరివెంపలవున్న మఱ్ఱిచెట్టుక్రిందకు శాంతి క్రియలు జరపటానికి చేరారు.

